క్లుప్తంగా

ఎంపీకి వినతి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్: జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిని ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ సమస్యను వివరించగా.. తెలగారపు రామారావు, ఎస్కే రహీమున్నీసా, జరీనా, శ్రీలక్ష్మి, దేవి, సత్యవతి, పూచి సీత, సక్కుబాయి, సీత, రాజ్యలక్ష్మి, రమణ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని..

కొణిజర్ల: మండలంలోని గోపవరం గ్రామంలో గతంలో నిర్మించిన చెక్‌డ్యామ్ మరమ్మతులకు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ దర్శి చెన్నారావు ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. మంగళవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎంపీని కలిసి వినతిపత్రం సమర్పించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఎర్రుపాలెం: మండలంలోని మామునూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ శాంతకుమారి, కాంగ్రెస్ నాయకులు బండారు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

వరలక్ష్మికి నివాళి

వైరారూరల్: మండలంలోని విప్పలమడక గ్రామానికి చెందిన పారుపల్లి వరలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, బాణాల వెంకటేశ్వర్లు, ముళ్లపాటి సీతారాములు, షేక్. లాల్‌మహ్మద్, కామినేని శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి దేవరాజు, సంజీవరావు, అప్పాం సురేశ్ నివాళులర్పించారు.

పశువైద్యశాల సందర్శన



సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

ముదిగొండ: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు వనంవారికిష్టాపురంలోని పశువైద్యశాల, పల్లెదవాఖానను కాంగ్రెస్ నాయకులు మంగళవారం సందర్శించారు. పశువైద్యాధికారి డాక్టర్ రమేశ్‌తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పీఏ శ్రీనివాస్, కొమ్మినేని రమేశ్‌బాబు, మట్టా బాబురాంరెడ్డి, ఉసికల రమేశ్, తుళ్లూరి జీవన్‌బాబు, కాకి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.


బీసీ కమిషన్‌కు వినతిపత్రం అందజేత



వినతిపత్రం ఇస్తున్న అన్వేశ్

ముదిగొండ: ఖమ్మంలోని కలెక్టరేట్‌లో బీసీ కమిషన్‌కు మంగళవారం బీసీ సమాజం పక్షాన జిల్లా ప్రధాన కార్యదర్శి బిచ్చాల అన్వేశ్ 30 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారి బీసీ సమాజ సమస్యలను గుర్తించి, సమగ్ర కుల జనగణనకు ముందుకు వచ్చి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



బి.నరేశ్

ఏన్కూరు: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఏన్కూరు గురుకుల విద్యార్థి ఎంపికయ్యాడు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో 68వ ఎస్‌జీఎఫ్ అండర్–14 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఏన్కూరు గురుకులంలో 9వ తరగతి చదువుతున్న బి.నరేశ్ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. డిసెంబర్ 3వ తేదీన ఝార్ఖండ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. నరేశ్‌ను ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

రబీకి ‘భరోసా’ ఉంటుందా?



కొణిజర్లలో మొక్కజొన్న సాగుకు దుక్కి చదును చేస్తున్న రైతు

- యాసంగికి సిద్ధమవుతున్న రైతాంగం
- పెట్టుబడి సాయంపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం
- ఇప్పటికే ఖరీఫ్‌లో నష్టపోయామంటున్న రైతులు

కొణిజర్ల: రైతులు యాసంగి సాగు చేసే సీజన్ వచ్చింది. ఎకరానికి రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తడం లేదు. ఖరీఫ్‌లో మొండిచేయి చూపించిన ప్రభుత్వం కనీసం యాసంగి సీజన్‌లో అయినా రైతు భరోసా అమలు చేస్తుందా, లేదా అని రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

మండలంలో 65 వేల ఎకరాల్లో సాగు

కొణిజర్ల మండలంలో మొత్తం 27 పంచాయతీలు 53 శివారు గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో దాదాపు 65 వేల ఎకరాల్లో రైతులు వివిధ పంటలు సాగు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2018 నుంచి 2023 వరకు ఐదేళ్ల పాటు రైతు బంధు పేరిట రైతులకు ఏటా రెండు విడతలు కలిపి ఎకరానికి రూ.10 వేల చొప్పున పెట్టుబడి సాయం అందజేసింది. అయితే ఎన్నికల సమయాన ప్రస్తుత ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే రైతులకు ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తున్నా ఇప్పటి వరకు రైతు భరోసా మాటెత్తడం లేదు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యాసంగి సీజన్‌కు రైతు భరోసా ఇస్తామని చెప్పినా అమలు విషయంలో స్పష్టత రావడం లేదు. వ్యవసాయ అధికారులు యాసంగిలో సాగు అంచనాలు కూడా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపారు. అయినా ప్రభుత్వం నుంచి ఇంత వరకు సంకేతాలు లేవని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

గందరగోళంగా రుణమాఫీ

రైతుభరోసా మాటేమో కానీ మండలంలో రైతుల రుణమాఫీ ప్రక్రియ సైతం అసంపూర్తిగానే మిగిలిపోయింది. ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు, ఎస్‌బీఐ, పీఏసీఎస్‌లు, డీసీసీబీ బ్రాంచ్‌ల ద్వారా పలువురు రైతులు రుణాలు తీసుకోగా.. దాదాపు 30 శాతం మందికే రుణమాఫీ వర్తించింది. రేషన్‌కార్డులు లేవని, ఆధార్ కార్డు మ్యాచ్ కాలేదని, రూ.2 లక్షలకు మించి రుణాలు ఉన్నాయనే తదితర కారణాలతో మాఫీ చేయలేదని చెబుతున్నారు. రేషన్ కార్డులు లేని వారికి కుటుంబ నిర్ధారణ చేస్తే మాఫీ అవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు ఆ పని కూడా చేశారు. అయితే, దాదాపు 11 వేల మంది రైతులకు పైగా కుటుంబ నిర్ధారణ చేయాల్సి ఉండగా 665 మందిని వదిలేసినట్లు తెలుస్తోంది. కుటుంబ నిర్ధారణ నిరంతర ప్రక్రియ అని స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినా అక్టోబర్‌లోనే అధికారులు సైట్ నిలిపివేశారు. జిల్లాలో సుమారు 16,008 మంది రైతులు కుటుంబ నిర్ధారణకు దూరమయ్యారని.. ఫలితంగా వీరికి రుణమాఫీ వర్తించదని అధికారులే చెబుతున్నారు. బ్యాంకర్ల నుంచి సమాచారం తీసుకుని కుటుంబ నిర్ధారణ చేసినందున తమకెలాంటి సంబంధం లేదని వ్యవసాయ శాఖాధికారులు చేతులెత్తేస్తున్నారు. ఇప్పుడు రైతు భరోసా కూడా అలాగే జరుగుతుందేమోననే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతున్నందున ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాల్సి ఉంది.

రుణమాఫీ కాలేదు..



2021లో ఏపీజీవీబీలో రూ.లక్ష రుణం తీసుకున్నాను. నాకు తెల్ల రేషన్‌కార్డు లేకపోవడంతో మాఫీ కాలేదు. ఇప్పుడు అప్పు రూ.1.32 లక్షలకు చేరింది. కుటుంబ నిర్ధారణ కోసం అధికారులు ఫొటో తీసుకున్నా మాఫీకి సంబంధించి సమాచారం లేదు.

–బోడపోతుల రమేశ్, రైతు కొణిజర్ల

రైతు భరోసా ఊసే లేదు..



ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని, రూ.2 లక్షలు రుణ మాఫీ చేస్తామంటే నమ్మాం. కానీ ఇప్పుడు కొర్రీలు పెట్టి రుణమాఫీ చేయలేదు. రైతు భరోసా ఊసే లేదు. ప్రజా ప్రతినిధులు, అధికారుల మాటలకు అసలు పొంతనే లేకుండా ఉంది.

–తాళ్లూరి చిన్నపుల్లయ్య రైతు, పెద్దగోపతి

ఈసారైనా ఇవ్వాలి



ప్రభుత్వం ప్రకటించినట్లుగా రైతు భరోసా యాసంగి సీజన్‌కైనా ఇచ్చి రైతులను ఆదుకోవాలి. కనీసం సన్న, చిన్నకారు రైతులకైనా నగదు అందజేయాలి. ప్రజాప్రతినిధులు మాటలు చెబుతున్నా కార్యాచరణ లేదు. ఇకనైనా ప్రభుత్వం పంపిణీ చేయాలి.

–టి.వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు

ఇందిరాగాంధీకి ఘన నివాళులు



ఎర్రుపాలెం: నివాళులర్పిస్తున్న నాయకులు



సత్తుపల్లిటౌన్: నివాళులర్పిస్తున్న నాయకులు



కారేపల్లి: కేక్ తినిపిస్తున్న నాయకురాలు

వేంసూరు/తల్లాడ/ముదిగొండ/సత్తుపల్లిటౌన్/ఎర్రుపాలెం/కారేపల్లి/కల్లూరు: దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మంగళవారం వేంసూరు, తల్లాడ, సత్తుపల్లి, ఎర్రుపాలెం, కారేపల్లి, కల్లూరు మండలాల్లో కాంగ్రెస్ నాయకులు.. ముదిగొండ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీతఎల్లబెత్, సిబ్బంది ఘన నివాళులర్పించారు. ఆయా కార్యక్రమంలో పుచ్చాకాయల సోమిరెడ్డి, ఎండీ ఫైజుద్దీన్, మహ్మద్ అక్బర్, బొమ్మనబోయిన వెంకటేశ్వరరావు, గడ్డం జగన్‌మోహన్‌రెడ్డి, వంటల చంటి, ఎండీ పక్రుద్దీన్, భూక్యా నాగులు, మల్లెల్లి నర్సింహారావు, కాపా సుధాకర్, రాయల రాము, దగ్గుల రఘుపతిరెడ్డి, వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, వేమిశెట్టి నాగన్న, గొడుగునూరి శ్రీనివాసరెడ్డి, కటికి కిరణ్, కేతేపల్లి భాస్కర్‌రావు, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, శీలం ప్రతాప్‌రెడ్డి, బండారు నర్సింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, బానోత్ శ్రీనివాసరావు, అనుమోలు కృష్ణారావు, గుడేటి బాబూరావు, మొగిలి అప్పారావు, వేమిరెడ్డి రామిరెడ్డి, శీలం వెంకట్రామిరెడ్డి, నన్నపనేని రామారావు, షేక్ ఇస్మాయిల్, దేవరకొండ అన్నపూర్ణ, దేవరకొండ శ్రీనివాసరావు, మేరి చెన్నయ్య, వెంకటనర్సయ్య, పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, సురేందర్ మనియార్, పోలగాని శ్రీనివాసరావు, మేదరి టోనీవీరప్రతాప్, ఎండీ హనీఫ్, తాజుద్దీన్, కడియాల సుధాకర్, షంషుద్దీన్, షఫీ, తొగర శ్రీను, మద్దెబోయిన మల్లేశ్, శీలం బ్రహ్మారెడ్డి, ఇజ్జగాని శ్రీలత, గోసు వెంకటకృష్ణ, ఎలమరెడ్డి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం పరిశీలన



రైతులతో మాట్లాడుతున్న ఏసీపీ రెహమాన్

మధిర: మండలంలోని మాటూరు వద్ద ఉన్న మంజీత్ కాటన్ మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం వైరా అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ మహ్మద్ రెహమాన్ ఆకస్మికంగా సందర్శించారు. తీసుకొచ్చిన పత్తి, రవాణా బిల్లులు.. తదితర అంశాలపై రైతులతో మాట్లాడారు. తేమశాతం చూసే పరికరంతో స్వయంగా ఏసీపీ తనిఖీ చేసి చూశారు. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టకుండా నిబంధనల ప్రకారం పారదర్శకంగా పత్తి కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. ఏదైనా శాంతి భద్రతల సమస్య వస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మధిర రూరల్ ఎస్‌ఐ లక్ష్మీభార్గవి పాల్గొన్నారు.

ఘనంగా నాయీబ్రాహ్మణ వనసమారాధన



వనసమారాధనలో ఉసిరిచెట్టుకు పూజలు చేస్తున్న నాయీబ్రాహ్మణులు

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం గ్రామంలోని మామిడితోటలో మంగళవారం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వనసమారాధన నిర్వహించారు. ఉసిరిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. దీపాలను వెలిగించారు. సహపంక్తి భోజనాలు చేశారు. మిమిక్రీ, మ్యాజిక్‌షో, బెలూన్ గేమ్, చిన్నారుల నృత్యాలు అలరించాయి. శోభనాద్రి, వెల్లంకి నాగరాజు, వినుకొల్లు సాయిబాబు, నాగులవంచ సాయి, ఉయ్యూరు శ్రీనివాసరావు, సాయిరామ్ తదితరులున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ముదిగొండ: మండలంలోని కమలాపురంలో పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిఫారసుతో ఐదుగురికి రూ.1.09 లక్షల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. నాయకులు ఆదినారాయణరెడ్డి, వాకా వెంకటేశ్వరరెడ్డి, ఇలవల పుల్లారెడ్డి, రామయ్య పాల్గొన్నారు.

ఈ–వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై వర్క్‌షాప్



ఎగ్జిబిట్‌ను పరిశీలిస్తున్న నాగేశ్వరరావు

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గల తెలంగాణ గిరిజన బాలికల సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ–వేస్ట్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ హార్డ్‌వేర్‌పై మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎస్‌ఆర్‌బీజీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ హెచ్‌ఓడీ డాక్టర్ కె.నాగేశ్వరరావు హాజరై బాలికలకు హార్డ్‌వేర్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ–వేస్ట్ మేనేజ్‌మెంట్ గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.శ్రావణి, వైస్ ప్రిన్సిపాల్ ఎం.నవ్య, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ కేపీ ఐశ్వర్య, సీజీజీ కో–ఆర్డినేటర్ కె.రజని, కంప్యూటర్ సైన్స్ హెడ్ బి.రాజేశ్వరి, అధ్యాపకులు పి.రాధ, వి.భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేను వేగంగా పూర్తిచేయాలి



ముదిగొండ: సర్వే తీరును పరిశీలిస్తున్న ఎంపీడీఓ



బోనకల్: వేలి ముద్ర వేయిస్తున్న ఎంపీడీఓ

ముదిగొండ: సమగ్ర కుటుంబ సర్వే గడువులోగా పూర్తయ్యేలా వేగం పెంచాలని ఎంపీడీఓ శ్రీధర్ స్వామి సూచించారు. మండలంలోని వల్లభి, బాణాపురం, కమలాపురం గ్రామాల్లో మంగళవారం ఆయన సర్వేను పరిశీలించి ఉద్యోగులకు సూచనలు చేశారు. ప్రజలు కూడా పూర్తి వివరాలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బోనకల్‌లో..

బోనకల్: కుటుంబ సమగ్ర సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ రమాదేవి ఎన్యూమరేటర్లకు సూచించారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో సర్వే తీరును మంగళవారం ఆమె పరిశీలించారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ ఒక్క ఇంటిని విడిచిపెట్టొద్దని పేర్కొన్నారు.

బోనస్‌తో రైతులు లబ్ధి పొందాలి



వీసీలో పాల్గొన్న ఏఓ మంజుఖాన్

వైరారూరల్: రైతులు ప్రభుత్వం అందించే బోనస్ నగదుతో లబ్ధిపొందాలని మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్ సూచించారు. మండలంలోని ఖానాపురం రైతువేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఆ తర్వాత ఏఓ పత్తి రైతులు పత్తి పంటను జిన్నింగ్ మిల్లులకు విక్రయించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వరి కోతలు ముగిసిన తర్వాత రైతులు వరి కొయ్యలను కాల్చకుండా వ్యవసాయ భూమిలోనే కలియదున్నాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు సపవత్ సైదులు, మేడా రాజేశ్, పరిటాల వెంకటనర్సయ్య, ఐలూరి వాసంతి, వెంపటి కీర్తి, రైతులు షేక్ లాల్‌మహ్మద్, తన్నీరు కిశోర్, సూరయ్య, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కేంద్రాల్లోనే మద్దతు ధర



సిరిపురంలో సర్వేను పర్యవేక్షిస్తున్న ఆర్డీఓ

మధిర/మధిరరూరల్: నిర్దేశిత తేమ శాతం వచ్చాక ధాన్యాన్ని తీసుకొస్తే ప్రభుత్వ కేంద్రాల్లో మద్దతు ధర లభిస్తుందని ఖమ్మం ఆర్డీఓ జి.నర్సింహారావు తెలిపారు. మండలంలోని వంగవీడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన మండల ప్రత్యేకాధికారి ఎ.శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ కేంద్రాల్లో మాత్రమే మద్దతు ధర లభిస్తుందని, ఈ విషయాన్ని గమనించి దళారులకు ధాన్యాన్ని విక్రయించొద్దని సూచించారు. కాగా, మండలంలోని సిరిపురంలో కుటుంబ సర్వేను ఆర్డీఓ నర్సింహారావు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలు అపోహలను విడనాడి సిబ్బందికి సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ



కల్లూరు: క్రీడా సామగ్రితో విద్యార్థులు



వైరా: స్పోర్ట్స్ కిట్‌తో విద్యార్థులు, లయన్స్ బాధ్యులు

కల్లూరు: కల్లూరు లయన్స్‌క్లబ్ సహకారంతో నల్లగొండ లయన్స్‌క్లబ్ బాధ్యులు రేపాల మన్మోహన్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.10 వేల విలువైన క్రీడా సామగ్రి అందించారు. 287 మంది విద్యార్థులకు ఉపయోగపడేలా వాలీబాల్‌లు, త్రోబాల్‌లు, క్రికెట్ కిట్లు, చెస్ బోర్డులు, టెన్నిస్ బాల్‌లు, రింగ్‌లు, కోలాటం కర్రలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం జొన్నలగడ్డ నాగలక్ష్మి, స్టాఫ్ సెక్రటరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎస్కే రహీమ్, శ్రీనివాస్.. లయన్స్‌క్లబ్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కల్లూరు లయన్స్‌క్లబ్ బాధ్యులు చలువాది నగేశ్, గంగుల నారాయణరావు, నరసింహారావు, పీడీ బానోత్ భీమా, పీఈటీ పుసుపులేటి వీరరాఘవయ్య పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్ అందజేత

వైరా: వైరాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రేపాల మదన్‌మోహన్ సమకూర్చిన రూ.10 వేల విలువైన స్పోర్ట్స్ కిట్‌ను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణతో పాటు ఉండ్రూ శ్యాంబాబు, లగడపాటి ప్రభాకర్, ఉండ్రూ వరలక్ష్మి, పెనుగొండ ఉపేందర్‌రావు, గంగవలరపు కిషన్, జాలా పుల్లారావు, ఉయ్యూరు రామకృష్ణ, సూర్యదేవర శ్రీధర్, జాలా మహాలక్ష్మి, మర్రికంటి రాంగోపాల్ పాల్గొన్నారు.

లింక్ రహదారికి హద్దులు ఏర్పాటు



హద్దులను పరిశీలిస్తున్న అధికారులు

బోనకల్: మండలంలోని చొప్పకట్లపాలెం – చింతకాని వరకు ఏర్పాటు చేయనున్న లింక్ రహదారికి మంగళవారం పంచాయతీ రాజ్, రెవెన్యూ అధికారులు హద్దులను ఏర్పాటు చేశారు. 5.5 కిలోమీటర్ల మేర రూ. 5.50 కోట్లతో వేయనున్న బీటీ రోడ్డుకు ఇటీవల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ రహదారి చొప్పకట్లపాలెం గ్రామంలోని 10 ఎకరాల ప్రభుత్వ భూమి మధ్య నుంచి వెళ్తుండటంతో అధికారులు ఒక చివరి నుంచి వెళ్లేవిధంగా హద్దులు ఏర్పాటు చేశారు. ఆ భూమిలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తహసీల్దార్ పున్నంచందర్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్‌ఈ తానేశ్వర్, ఈఈ వెంకటరెడ్డి, డీఈ శ్రీనివాసరావు, ఆర్‌ఐ లక్ష్మణ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



వేంసూరు: అయోధ్య నుంచి వచ్చిన వత్తులను భక్తులకు అందిస్తున్న చెన్నకేశవరెడ్డి



సత్తుపల్లిటౌన్: అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

ముదిగొండ/వేంసూరు: మండలంలోని అమ్మపేట శ్రీపార్వతి సమేత శంభులింగేశ్వరస్వామి దేవస్థానంలో మహాలక్ష బిల్వ దళాల పూజా మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు మునగలేటి రమేశ్‌శర్మ, మునగలేటి వంశీశర్మ, మాధవశర్మ, గుంటూరు పద్మనాభాచార్యులు, శ్రీకాంత్‌శర్మ ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన, కుంకమార్చన, రుద్రహోమం, మూల మంత్రహోమాలు నిర్వహించారు. అలాగే, మండలంలోని వెంకటాపురం ఆంజనేయస్వామి ఆలయంలో ధర్మకర్త పుచ్చకాయల చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో లక్ష వత్తుల దీపారాధన ఘనంగా నిర్వహించారు. అయోధ్య నుంచి వచ్చిన వత్తులకు పూజ చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వేంసూరురోడ్ మెట్టాంజనేయస్వామి, అయ్యగారిపేట భక్తాంజనేయ స్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దాతలు అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎం.వెంకటరమణ, లక్ష్మీకాంతం, వంశీ, కె.ప్రతాప్‌రెడ్డి, అరుణ, పంతంగి మారేశ్వరరావు, రమాదేవి, కృష్ణతేజ, సాయిపవన్, చక్రధర్, తిరుమలదేవి, సింగారావు, లీలా, కుటుంబరావు, మల్లూరు అంకమరాజు, కాలినేని కాంతారావు, కొప్పుల రజిని, నాగళ్ల ప్రసాద్, పురుషోత్తం, నాగళ్ల శ్రీను పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

కారేపల్లి: ఈ నెల 21వ తేదీన ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం సందర్భంగా.. పల్లెపల్లెల్లో ముదిరాజ్ జెండాను ఎగురవేయాలని మంగళవారం కారేపల్లి శ్రీపెద్దమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల కమిటీ నాయకులు తురక నారాయణ మాట్లాడుతూ.. ముదిరాజ్‌ల సంక్షేమానికి పాలకులు కృషి చేయాలని, మత్స్య కార్మికులకు రుణసౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం, మత్స్యశాఖ సంఘం నాయకులు బోళ్ల కొమరయ్య, తురక రాంబాబు, తురక సాంబయ్య, ఉడతల సారంగపాణి, కోటేశ్వరరావు, సరిత తదితరులు పాల్గొన్నారు.